LAKSHMI GANPATHI - VANGALA KUMAR SWAMY
GK MEDIA

తాజా సినిమా
తెలుగు సినిమా నేస్తం

ఎడిటర్ & పబ్లిషర్ : వంగాల కుమారస్వామి | 9963444643 | www. tazacinema.in | e-mail:tazacinema22@gmail.com | బుధవారం, 04.03.2026

50 రోజులు పూర్తి చేసుకున్న మన శంకరవరప్రసాద్ గారు

మెగాస్టార్ చిరంజీవి మరోసారి తాను మాస్‌ఫ్యామిలీ ఎంటర్టైనర్లలో తిరుగులేని రాజు అని నిరూపించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ పై సాహు గారపాటి, సుష్మితా కొణిదెల నిర్మించిన ఆయన లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మన శంకరవరప్రసాద్ గారు బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టడమే కాకుండా, ఈ రోజుల్లో చాలా అరుదుగా కనిపించే 50 రోజుల థియేట్రికల్ రన్ సాధించింది. ప్రస్తుతం OTT ప్రభావంతో థియేటర్ రన్స్ తగ్గిపోతున్న పరిస్థితుల్లో కూడా, ZEE5లో విడుదలైన తర్వాత కూడా ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులను అలరించింది. OTT ప్లాట్‌ఫారమ్ ZEE5 లో కూడా MSG ఆల్‌టైమ్ బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచి, పలు భాషల్లో నెంబర్ 1 ట్రెండింగ్‌గా కొనసాగడం ప్రజాదరణకు నిదర్శనం. ఈ చిత్రం రీజినల్ స్థాయిలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. చిరంజీవి, అనిల్ రావిపూడి కెరీర్‌లో తొలి 400 కోట్ల బ్లాక్‌బస్టర్‌గా రికార్డు సృష్టించింది. ఉత్తర అమెరికాలో దాదాపు 3.5 మిలియన్ డాలర్ల వసూళ్లు సాధించి గ్లోబల్ మార్కెట్‌లో కూడా తన పవర్ ని చాటింది. అలాగే బుక్‌మైషోలో 3.8 మిలియన్లకు పైగా టికెట్లు అమ్ముడవడం రీజినల్ సినిమాల్లో హయ్యస్ట్ రికార్డ్. ఈ విజయానికి ప్రధాన కారణం చిరంజీవి రిఫ్రెషింగ్, ఎనర్జిటిక్ అవతార్. ఆయన లైవ్లీ ఎక్స్‌ప్రెషన్స్, యూత్‌ఫుల్ ఎనర్జీ, అద్భుతమైన కామిక్ టైమింగ్ ప్రేక్షకులను మళ్లీ గోల్డెన్ ఎరా గుర్తు చేస్తూ అలరించారు. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌కు పేరుపొందిన అనిల్ రావిపూడి మరోసారి అన్ని వయస్సుల ప్రేక్షకులను ఆకట్టుకునే క్లాసిక్‌ను అందించారు. పండుగ సీజన్‌లో ఫ్యామిలీస్ మెయిన్ చాయిస్ గా నిలిచిన ఈ చిత్రం ఫీల్ గుడ్ నేరేటివ్‌తో ప్రత్యేక స్థానం సంపాదించింది.

సొంత ఊరు తుమ్మన్ పేటలో పెళ్లి వేడుకలు జరుపుకున్న విజయ్ దేవరకొండ



ఇటీవలే వైవాహిక జీవితం లోకి అడుగుపెట్టిన హీరో విజయ్ దేవరకొండ తన సతీమణి రశ్మిక మందన్న, కుటుంబ సభ్యులతో కలిసి సొంత ఊరు తుమ్మపేటకు వెళ్లారు. నాగర్ కర్నూలు జిల్లాలోని బల్మూరు మండలంలో ఉన్న తుమ్మన్ పేట విజయ్ సొంతూరు. పెళ్లైన తర్వాత తొలిసారి అక్కడికి కుటుంబ సభ్యుల తో కలిసి వెళ్లారు విజయ్ దేవరకొండ. విజయ్ కు టుంబానికి తుమ్మన్ పేట గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ గ్రామంలో ఉన్న తమ స్వగృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం జరుపుకున్నారు విజయ్. స్థానిక ప్రజలందరికీ విజయ్ కుటుంబ సభ్యులు పెళ్లి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ సొంత గ్రామంలో పెళ్లి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంది. మా జంటకు ఆశీస్సులు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మన గ్రామానికి చాలా మంచి పనులు చేయాలని ఉంది. ఒక్కొక్కటిగా చేసుకుంటూ వెళ్దాం. ఇక్కడ మాకు సొంత ఇళ్లు, పొలమూ ఉన్నాయి. ఇక నుంచి తరుచుగా మన గ్రామానికి వస్తాను. అచ్చం పేట డివిజన్ లో ఉన్న 44 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 9, 10వ తరగతి విద్యార్థులకు విజయ్ దేవరకొండ ఛారిట బుల్ ట్రస్ట్ తరుపున స్కాలర్ షిప్స్ అందిస్తాం. అన్నారు.

సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది: లయ

మిస్సమ్మ', 'అదిరందయ్యా చంద్రం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' లాంటి క్లాసిక్ ఎంటర్‌టైనర్స్ తర్వాత శివాజీ, లయ జంటగా నటించిన సినిమా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' లాంటి విజయాల తర్వాత ఈటీవీ విన్‌తో కలిసి ప్రముఖ నిర్మాతలు బన్నీవాస్, వంశీ నందిపాటి విడుదల చేస్తున్న సినిమా ఇది. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేసింది. క్రైమ్‌కామెడీ ఫ్యామిలీ థ్రిల్లర్‌గా వస్తున్న 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సినిమాను ఈటీవీ విన్ అసోసియేషన్‌తో శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రిక్కి సమర్పణలో హీరో శివాజీ స్వయంగా నిర్మిస్తుండగా.. సుధీర్ శ్రీరామ్ తెరకెక్కించారు. మార్చి 6న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా హీరోయిన్ లయ ఈ చిత్ర విశేషాల గురించి విలేకరులతో మాట్లాడారు. శివాజీ గారు నేను కలిసి నటించి 20 ఏళ్లు అవుతుంది. ఈ చిత్రంలో నటించాలి అనగానే ఫ్యామిలీ డ్రామా అనుకున్నాను. కానీ ఇది అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్ అనగానే నాకు ఇష్టమైన జోనర్‌లో ఉంది అనిపించింది. నాకు కామెడీ సినిమాలంటే ఇష్టం. అందరికి కనెక్ట్ అయ్యే సినిమా ఇది. కామెడీ జోనర్ అనేది అని ఏజ్‌ల వారికి నచ్చుతుంది. ఈ కామెడీ సినిమాలో ఓ ఇంట్రెస్టింగ్ ట్విస్ట్‌తో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఇది డార్క్ కామెడీ జోనర్. కామెడీ క్రైమ్ థ్రిల్లర్ ఇది. కథ వినగానే యూనిక్ ఫీలింగ్ వచ్చింది. ఈ చిత్రంలో నేనుఉత్తర పాత్రలో నటించాను. ఇప్పటి వరకు నన్ను నేను ఇలాంటి పాత్రలో చూసుకోలేదు. నాకు కూడా ఈ పాత్ర వినగానే ఎంతో ఎక్స్‌యిటింగ్‌గా అనిపించింది. మంగపతిలాంటి పవర్‌ఫుల్ పాత్ర చేసిన హీరోను డామినేట్ చేసే పాత్ర నాది. కానీ శివాజీ గారు ఎంతో ఎంకరైజ్ చేశారు. నా రోల్ బాగా నచ్చింది. నేను, శివాజీ కలిసి నటించిన సన్నివేశాలు ఎంతో హిలేరియస్ గా ఉంటాయి. ప్రారంభంలో థియేటర్‌కే అనుకున్నాం. కానీ మధ్యలో అనుకోకుండా ఓటీటీలో స్ట్రీమింగ్ అన్నారు. నన్ను నేను పెద్ద స్క్రీన్‌లో చూసుకోవడం అలవాటు కాబట్టి ఓటీటీ అనగానే కొంచెం డిజప్పాయింట్ అయ్యాను. అయితే మళ్లీ చాలా మంది ప్రముఖులు సినిమా చూసి ఇది థియేటర్‌లో విడుదల చేసే సినిమా అని అనడంతో మళ్లీ థియేటర్‌లోకి రాబోతుంది.. మా అమ్మాయి ఓటీటీలో సినిమా అనగానే ఎంతో బాధపడింది. నా సినిమా అంటే వెండితెరపై చూడాలనేది తన కోరిక. ఇప్పుడు థియేటర్ అనగానే ఎంతో ఆనందంగా ఉంది. ట్రైలర్ బాగుంది. అందరికి నచ్చింది అంటున్నారు. సినిమా కూడా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. అందరిని సంతృప్తిపరిచే సినిమా ఇది. అందరూ ఓ మంచి సినిమా శాటిస్‌ఫాక్షన్‌తో వెళ్లిపోతారు.

'సరస్వతి' అందరికీ కనెక్ట్ అయ్యే గ్రిప్పింగ్ థ్రిల్లర్ : నిర్మాత పూజా శరత్ కుమార్

వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్ తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రం 'సరస్వతి'. హైకాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో క్యూరియాసిటీ పెంచింది. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత పూజా శరత్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. సరస్వతి మంచి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, ట్విస్టులు ఉన్నవన్ ప్యాకేజ్ పటాక. మీరందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. రెండు గంటల సినిమాని ఎంత గ్రిప్పింగా చేయాలో అంత అద్భుతంగా సినిమాని తీర్చిదిద్దాం. ఆ క్యారెక్టర్ గురించి ఇప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు. వరలక్ష్మి మంచి విజన్ తో ఆ క్యారెక్టర్ ని డిజైన్ చేసింది. ఆ క్యారెక్టర్ కి ప్రియమణి గారు పర్ఫెక్ట్ యాప్ట్. చాలా మంచి పెర్ఫార్మన్స్ ఇచ్చారు. బ్యానర్ కి ఏదైనా మంచి పేరు పెట్టాలి అనుకున్నప్పుడు ఫుడ్ తో కనెక్షన్ నా పేరు అయితే అందరికీ కనెక్ట్ గా ఉంటుందని అనుకున్నాం. వరలక్ష్మికి దోశ చాలా ఫేవరెట్. దోస డైరీస్ ఐడియా అందరికీ నచ్చింది. నాకు ప్రొడక్షన్ పై ఆసక్తి ఉంది. చాలా మ్యూజిక్ షోలు చేశాను. అందులో రహమాన్ గారివి కూడా ఉన్నాయి. తర్వాత రడార్ లో కొన్నేళ్ళు పని పనిచేశాను. నాకు కెమెరా వెనక ఉండడమే ఇష్టం. అసలు యాక్టింగ్ రాదు. ఇదొక క్రైమ్ థ్రిల్లర్. చాలా మంచి సోషల్ మెసేజ్ ఉంది ఈ ట్రైలర్ లో ప్రతి అమ్మాయి సరస్వతి లాగా ఉండదు సమయం వస్తే కాళీలా మారుతుంది అనే ఒక డైలాగ్ ఉంది. ఈ కథ వెనుక ఉన్న ఆలోచన అదే. ఒక స్ట్రాంగ్ విమెన్ క్యారెక్టర్ ఇందులో చూస్తారు. చాలా బలమైన కథ ఇది. వరలక్ష్మీ చాలా పర్సనల్ గా కనెక్ట్ అయిన కథ. ఈ కథ ఈటీవీ బాపినీడు గారి చెప్పాం, వారికి చాలా నచ్చింది. మేమే చేస్తామని చెప్పారు. ఇందులో కోర్ట్ సీన్స్ చాలా ఇంపార్టెంట్. దాదాపు 7 నిమిషాల సింగిల్ షాట్ ఒకటి ఉంది. అది చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. సినిమా చూస్తున్నప్పుడు ఆడియన్స్ కథకి చాలా కనెక్ట్ అవుతారు. అందరు ఆడియన్స్ చూడదగ్గ సిని ఇది. వరలక్ష్మి ఇప్పుడు హైదరాబాద్ అమ్మాయి అయిపోయింది. తన డైరెక్షన్ చేస్తున్న తొలి సినిమా తెలుగులోనే ఉండాలని తన బలంగా కోరుకుంది.

మూడేళ్ల వివాహ బంధాన్ని ఘనంగా సెలెబ్రేట్ చేసుకున్న మంచు మనోజ్, భూమా మౌనికా రెడ్డి

మంచు మనోజ్, భూమా మౌనికా రెడ్డి ఈ రోజు (మార్చి 3) తమ మూడవ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు. సన్నిహితులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల మధ్య ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. సినిమా, ఫ్యామిలీ మధ్య ఉన్న రిలేషన్ కారణంగా ఈ ఇద్దరూ ఒక్కటయ్యారని అంతా అనుకుంటారు. కానీ ఇద్దరిలో ఉన్న క్రమశిక్షణ, జీవిత లక్ష్యాల కారణంగా ఒక్కటయ్యారు. అలా పరిచయం ప్రేమగా మారి ఇద్దర్నీ జీవిత ప్రయాణంలో ఒకే దారికి తీసుకు వచ్చింది. మూడు సంవత్సరాల వైవాహిక బంధం తర్వాత మనోజ్ - భూమ కుటుంబం మరింత అందంగా పెరిగింది. కుమారుడు ధైరవ్‌తో పాటు ఏప్రిల్ 2, 2024న జన్మించిన దేవసేన శోభ ఎంఎంతో మనోజ్, మౌనికల జీవితం మరింత అందంగా, ఆదర్శవంతంగా మారింది. వృత్తిపరంగా మనోజ్‌కి వివాహం తరువాత మరింత కలిసి వచ్చింది. 'భైరవం', 'మిరాయ్' అంటూ వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను కొట్టేశారు. అతని అద్భుతమైన స్క్రీన్ ప్రజెన్స్, మాస్ అప్పీల్‌ను ఈ సినిమాలు పునరుద్ఘాటించాయి. ప్రేక్షకుల్లో మనోజ్‌కి ఉన్న చెరగని ప్రేమకు, అభిమానానికి ఈ చిత్రాలకు లభించిన ఆదరణే నిదర్శనం. ప్రస్తుతం మనోజ్ 'డేవిడ్ రెడ్డి' షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. ఇది ఇప్పటికే భారీ అంచనాల్ని క్రియేట్ చేసింది. ఇంకా మరిన్ని ప్రాజెక్టుల్ని మనోజ్ పట్టాలెక్కించే పనిలో ఉన్నారు. ఇక సినిమాలే కాకుండా మనోజ్ గత ఏడాది నవంబర్‌లో మోహన రాగ మ్యూజిక్‌ను ప్రారంభించారు. కొత్త వారిని, నూతన ప్రతిభను ప్రోత్సహించడానికి ప్రపంచ వేదికపై తెలుగు సంగీతాన్ని ఉన్నతీకరించడానికి అంకితమైన మ్యూజిక్ లేబుల్‌గా ఇది రానుంది. మౌనిక సైతం తన సొంత సామ్రాజ్యాన్ని నిర్మించుకుంటున్నారు. 'నమస్తే వరల్డ్ సెలబ్రేటింగ్ కిడ్స్' ఫౌండర్, సీఈవోగా స్వదేశీ బొమ్మల బ్రాండ్‌ను ప్రారంభించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా మూడు వందలకు పైగా రిటైల్ స్టోర్‌లలో 75 వేల యూనిట్లకు పైగా విక్రయించారు. వీటిలో హామ్లీస్, మదర్‌కేర్, అమెజాన్, ఫస్ట్‌క్రై అన్నీ పూర్తిగా స్వయం నిధులతో, జీరో పెయిడ్ ప్రమోషన్‌లతో ఉన్నాయి. ఈ బ్రాండ్ రిలయన్స్‌తో పంపిణీ భాగస్వామ్యాన్ని పొందింది. ఇప్పుడు దాని డైరెక్ట్ టు కన్జ్యూమర్ కార్యకలాపాలను విస్తరించడానికి సిద్ధమవుతోంది. నమస్తే వరల్డ్‌ని మౌనిక కేవలం ఒక వ్యాపారంగా చూడటం లేదు. భారతదేశంలో తయారు చేసిన, సాంస్కృతికంగా పెనవేసుకున్న బొమ్మలను ప్రతి పిల్లల చేతుల్లోకి చేర్చాలని ఆమె తపిస్తున్నారు.

ప్యారడైజ్ 'ఆయా షేర్' సాంగ్ కి వస్తున్న అద్భుతమైన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇస్తోంది: కొరియోగ్రాఫర్ సుధన్ మాస్టర్

నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెక్ట్ 'ది ప్యారడైజ్ ఫస్ట్ సింగిల్ ఆయా షేర్ వరల్డ్ వైడ్ సంచలనం సృష్టించింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. ప్రస్తుతం ఆయా షేర్ ప్రపంచవ్యాప్తంగా టాప్ లో ట్రెండ్ అవుతూ భారీ రెస్పాన్స్ అందుకుంటుంది. 'ది ప్యారడైజ్ చిత్రం ఆగస్టు 21న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఆయా షేర్ సాంగ్ కొరియోగ్రాఫర్ సుధన్ మాస్టర్ విలేకరలు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. -ఈ సినిమా అవకాశం రావడానికి మొదటి కారణం దర్శకుడు శ్రీకాంత్ గారు. నేను దసరా సినిమాకి ప్రేమ్ రక్షిత్ మాస్టర్ దగ్గర అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పని చేశాను ఆ సినిమా అంతా ట్రావెల్ అయ్యాను. అప్పడే శ్రీకాంత్ గారు 'నువ్వు ఎప్పడు కొరియోగ్రాఫర్ అవుతావు' అని అడిగారు. 'కొరియోగ్రాఫర్ అయితే కచ్చితంగా నేను సాంగ్ ఇస్తాను' అన్నారు. నేను కొరియోగ్రాఫర్ అవ్వాలి అని నిర్ణయించుకున్న తర్వాత మొదటి కలిసిన వ్యక్తి శ్రీకాంత్ గారే. ఇంతలో తమిళ్ నుంచి జననాయకన్ సినిమా అవకాశం కూడా వచ్చింది. -పారడైజ్ సినిమా మొదలైన తర్వాత డైరెక్షన్ ఫాలో అవుతానని చెప్పి శ్రీకాంత్ గారికి రిక్వెస్ట్ చేశాను. నాకు డైరెక్షన్ అంటే ఆసక్తి వుంది. నా ఖాళీ సమయం అంతా ఆయన దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సాంగ్ కి ముందు ఒక మాంటేజ్ సాంగ్ కూడా చేశాను. -ఆయా షేర్ ఇదివరకు ఎన్నడూ కూడా చూడని విధంగా ఉండాలని శ్రీకాంత్ గారు క్లియర్ గా చెప్పారు. ఎందుకంటే నాని గారు ఇప్పటివరకు చేయని ఒక క్యారెక్టర్ చేస్తున్నారు. శ్రీకాంత్ గారు ఒక గొప్ప విజన్ తో ఈ సినిమా తీస్తున్నారు. ఇంట్రో సాంగ్ చాలా ఇంపార్టెంట్. నాని గారు మంచి స్టైలిష్ డాన్సర్. కాకపోతే ఇప్పటివరకు చేసిన అన్నిట్లో కంటే ఒక పీక్ లోకి వెళ్లి ఈ సాంగ్ ఉండాలని శ్రీకాంత్ గారు నాకు క్లియర్ గా చెప్పారు. -ఇది నా తొలి అవకాశం. కచ్చితంగా నేను నిరూపించుకోవాలి. నాని గారిని మరో స్థాయిలో చూపించాలనే ఆలోచనతోనే కొరియోగ్రఫీ మొదలుపెట్టాను. అనిరుద్ గారు, సింగర్స్, లిరిక్ రైటర్ అందరూ కలిసి అద్భుతమైన సాంగ్ ఇచ్చారు. ఆ పాట చూసిన తర్వాత అంచనాలు ఇంకా పెరిగాయి. ఈ సాంగ్ కి న్యాయం చేయాలని తపనతో నిరంతరం పని చేశా. డైరెక్టర్, ప్రొడ్యూసర్ అందరు సలహాలు తీసుకుని ఒక ఎడిట్ వర్షన్ డైరెక్టర్ గారికి చూపించాను. ఆయనకి చాలా నచ్చింది. హుక్ స్టెప్ అద్భుతంగా కుదిరింది. అలాగే ఇందులో మూమెంట్స్ అన్నీ నాని గారి క్యారెక్టర్ లోనే ఉన్నాయి.

కాక్రోచ్ లో మన సొసైటీలోని డార్క్ సైడ్ చూపిస్తున్నాం

దర్శక నిర్మాతలు పి. సునీల్ కుమార్ రెడ్డి, బి. బాపిరాజు

-సొంత ఊరు, గంగపుత్రులు, ఒక రొమాంటిక్ క్రైమ్ కథ, గల్ఫ్, వలస వంటి చిత్రాలతో అవార్డులు, ప్రేక్షకుల రివార్డులు అందుకున్న డైరెక్టర్ పి. సునీల్ కుమార్ రెడ్డి రూపొందిస్తున్న తాజా చిత్రం "కాక్రోచ్". ఈ చిత్రంలో అభిలాష్ సుంకర, ప్రేమసన్, నవీన్, తీర్థ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. "కాక్రోచ్" సినిమాను శ్రీ లక్ష్మి పిక్చర్స్ బ్యానర్ పై బి.బాపిరాజు, ముతుకి నాగసత్యనారాయణ నిర్మిస్తున్నారు.ఈ సినిమా మార్చి 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు దర్శకుడు పి. సునీల్ కుమార్ రెడ్డి, నిర్మాత బి.బాపిరాజు. - నేను 70వ దశకంలో డిస్ట్రిబ్యూటర్ గా కెరీర్ స్టార్ట్ చేశాను. తమిళ సినిమాలను కొని తెలుగులో రిలీజ్ చేసేవాళ్లం. అప్పుడు డబ్బింగ్ ద్వారానే ఇతర చిత్రాలను ప్రేక్షకులు చూడగలిగేవారు. అలా చాలా సినిమాలు డిస్ట్రిబ్యూషన్ చేశాను. కొన్నాళ్లకు పి.సునీల్ కుమార్ రెడ్డి గారితో పరిచయం ఏర్పడింది. స్వర్గీయ రవీంద్రబాబు గారితో కలిసి సునీల్ కుమార్ రెడ్డి గారి కాంబినేషన్ లో వరుసగా చిత్రాలు చేస్తూ వచ్చాం. ఈ సినిమాలన్నీ మాకు నిర్మాతలుగా మంచి పేరు తీసుకొచ్చాయి. మా కాంబినేషన్ లో చేస్తున్న మరో వినూత్న సినిమా "కాక్రోచ్". ఎవరూ కావాలని తప్పులు చేయరు. ఆకలి, నిరుద్యోగం, పేదరికం వారితో తప్పులు చేయిస్తాయి. సమాజంలో వేల కోట్ల రూపాయలు ఉన్న ధనవంతులు ఉంటారు. వారిలో కొందరు రూపాయి సాయం చేయరు. పని దొరకని యువత విధిలేని పరిస్థితుల్లో తప్పుదారిలో వెళ్తుంటారు. పొట్ట కూటికోసం కొందరు మహిళలు వ్యభిచార వృత్తిలోకి వస్తుంటారు. అలాంటి కొందరు క్రిమినల్స్, వేశ్య మధ్య సాగిన ప్రేమ కథ ఈ సినిమాకు నేపథ్యం. ఈ కథను వీలైనంత బోల్డ్ గా తెరకెక్కించారు మా దర్శకుడు సునీల్ కుమార్ రెడ్డి. డైరెక్టర్ పి.సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ... నేను విశాఖలో జర్నలిస్ట్ గా పనిచేశాను. సొంతంగా ఒక పత్రిక నిర్వహించాను. వార్తల సేకరణలో భాగంగా పోలీసులు, నేరస్తులతో మాట్లాడుతుండేవాడిని. ఈ క్రమంలో వారు చెప్పే విషయాలు ఎంతో ఆసక్తిని కలిగిస్తుండేవి. కొందరు పోలీసులు, నేరస్తులతో కలిసి నేరాలు చేసేవారు. అలాంటివన్నీ విన్న తర్వాత ఈ నేపథ్యంతో సినిమా రూపొందిస్తే బాగుంటుంది అనిపించింది. మన నేరస్తుల గురించి ఒక అభిప్రాయం ఏర్పర్చుకుని ఉంటాం. కానీ వాళ్ల జీవితాలను దగ్గరగా చూశాక నా అభిప్రాయం పూర్తిగా మారిపోయింది. వాళ్లలో కొందరు ఉన్నత స్థాయికి వెళ్లాలని కలగన్న వారున్నారు. డాక్టర్ చదివి వైద్య సేవ చేయాలనుకునే వారూ ఉన్నారు. వాళ్ల కుటుంబాల్లో, వ్యక్తిగత జీవితాల్లో జరిగిన అనేక సంఘటనల వల్ల అనుకున్న దారిలో వెళ్లలేక క్రిమినల్స్ గా మారారు.

'మెన్షన్ హౌస్ మల్లేష్' మంచి కామెడీ, ఫ్యామిలీ ఎంటర్టైనర్ : హీరో శ్రీనాథ్ మాగంటి

శ్రీనాథ్ మాగంటి హీరోగా బాల సతీష్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మెన్షన్ హౌస్ మల్లేష్'. గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల హీరోయిన్స్. కనకమేడల ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజేష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలలై టీజర్, ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం మార్చి 6న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరో శ్రీనాథ్ మాగంటి విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. మా టైటిల్ మెన్షన్ హౌస్ మల్లేష్.. అయితే ఓవర్ లుక్ లో టైటిల్ ని అలా అనిపిపిస్తోంది. ఇందులో నా క్యారెక్టర్ తప్పుగా ఆ పేరు రాస్తాడు. కానీ జనాలు రైట్ గా చదువుతున్నారు. సినిమాకి క్యాచి టైటిల్ కావాలి. అలా ఈ టైటిల్ తో ఆకట్టుకున్నాం. పాటలు కూడా జనాల్లోకి వెళ్ళాయి. ఒక పొగరుబోతు, దారితప్పి లేనిపోనీ అలవాట్లుతో వున్న ఓ క్యారెక్టర్ ని అతని తల్లి, భార్య ఎలా దారిలోకి తీసుకోస్తారనేది చాలా సరదాగా చెప్పాం. ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్టైనింగ్ కామెడీ జానర్ ఫిల్మ్. ఫ్యామిలీ అంతా కలసి నవ్వుకునే సినిమా. హిట్ లో నీట్ గా ఉంటాను, అలాగే యానిమల్ లో కూడా నా క్యారెక్టర్ క్లాస్ గా ఉంటుంది. లక్కీ భాస్కర్ లో స్టైల్ మార్చుకుని వింటేజ్ లుక్ లో కనిపిస్తాను. నా మొహం చూస్తే చాలామంది క్లాస్ అనుకుంటారు, అంతేకాదు నేను తెలుగు వాడిని చెప్పుకోవడం కూడా నాకు ఒక సెపరేట్ కష్టం (నవ్వుతూ) నేను అమీర్ పేట్ బ్యాచ్ పక్కా తెలుగువాడిని. ఈ సినిమాలో నన్ను నేను కొత్తగా చూపించుకోడానికి ఒక అవకాశం దొరికింది. ఈ సినిమా యాక్టర్ కోసం కొన్ని రియల్ లైఫ్ క్యారెక్టర్స్ ని అబ్జర్వ్ చేశాను. అలాగే మా అమ్మ పాత చున్ని ఉంటే దాన్ని చొక్కాగా కుట్టించుకుని వేసుకున్నాను. మల్లేష్ ని చూపించడానికి నేను చాలా మారాల్సి వచ్చింది. ఈ సినిమాతో ఆడియన్స్ నా పేరు గుర్తుపెట్టుకుంటారని నమ్ముతున్నాను. ఆయనకు చాలా నచ్చింది. ట్రైలర్ చూసినంత సేపు నవ్వుకుంటున్నారు. సినిమా కూడా థియేటర్స్ లో చూస్తానని చెప్పారు ప్రస్తుతం స్పిరిట్ లో చాలా బిజీగా ఉన్నారు. సతీష్ గారికి ఇది ఫస్ట్ సినిమా. ఆయన చాలా క్లారిటీ ఉన్న డైరెక్టర్. బాడీ లాంగ్వేజ్, డైలాగ్ ఇలా అన్ని విషయాల్లోనూ చాలా కేర్ తీసుకున్నారు. ఈ సినిమాతో ఆయన మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఒక దర్శకుడు విజయం సాధిస్తే చాలా మంచి కథలు వస్తాయి. ఇది యూనివర్సల్ సబ్జెక్టు. కాకపోతే తెలంగాణ బ్యాక్ డ్రాప్ లో ఉంటుంది. రాజేష్ గారు అమెరికా నుంచి సినిమా అంటే చాలా పాషన్ తో వచ్చారు. సినిమా విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. అంత జాగ్రత్తగా చేసాం. ఒక నిర్మాత గెలిస్తే ఒక డైరెక్టర్ హీరో గెలుస్తాడు. నిర్మాత గెలిస్తే సినిమా టీమ్ అందరు గెలిచినట్లే. ఈ సినిమా అందర్నీ గెలిపిస్తుందని నమ్ముతున్నాను. ఆయన ఈ సినిమాలో నటించారు. అలాగే కొన్ని డైలాగ్స్ కూడా రాశారు.